

చంద్రబాబు అరెస్ట్ కక్ష సాధింపు కాదు

చంద్రబాబు నాయుడి అరెస్ట్ కక్ష సాధింపు కాదని ఉప ముఖ్యమంత్రి ఎస్బీ అంజద్‌బాషా అన్నారు. -8లో..



పారదర్శకంగా బదిలీల ప్రక్రియ

జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)లో 35 మండలాల సిబ్బందికి పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు పీడీ యదుభూషణరెడ్డి తెలిపారు. -8లో..

గరిష్ఠం/కనిష్ఠం
35.4/24.5

వాతావరణం

జిల్లాలో శనివారం 24.5 - 35.4 డిగ్రీల మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గంటకు 5.5 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచాయి.

- కడప అగ్రికల్చర్

న్యూస్‌రీల్

2న హ్యాండ్‌బాల్ జట్టుకు ఎంపిక

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని డీఎస్ఏ క్రీడా మైదానంలో అక్టోబర్ 2వ తేదీన ఉదయం 9 గంటలకు జిల్లా స్థాయి అండర్–19 (జూనియర్) బాలుర విభాగం, మహిళల సీనియర్ విభాగం జట్లకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.చిన్నపరెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శివప్రసాద్ తెలిపారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు పదోతరగతి మార్కుల జాబితా, ఆధార్ నకలు వెంట తీసుకురావాలని సూచించారు.

ఎస్‌జీఎఫ్ అండర్19 క్రీడలకు..

కడప నగరంలోని డాక్టర్ వైఎస్సార్ క్రీడా పాఠశాలలో అక్టోబర్ 2వతేదీన ఉదయం 9.30 గంటలకు ఎస్‌జీఎఫ్ అండర్–19 జట్లకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ అండర్–19 కార్యదర్శి సి. శారద తెలిపారు. హాకీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, వెయిట్ లిఫ్టింగ్, ఆర్చరీ, రెజ్లింగ్ క్రీడాంశాల్లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు తమ వెంట స్టడీ సర్టిఫికెట్, ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రొఫార్మా తీసుకురావాలని సూచించారు.

5న శాసనసభ కమిటీ బీసీ సభ్యుల రాక

కడప సెవెన్‌రోడ్స్: వెనుకబడిన తరగతులకు సంక్షేమ పథకాల అమలు తీరును పరిశీలించేందుకు అక్టోబరు 5న రాష్ట్ర శాసనసభ కమిటీ బీసీ సభ్యులు జిల్లాకు రానున్నట్లు కలెక్టర్ విజయరామరాజు ఓ ప్రకటనలో తెలిపారు. కమిటీ చైర్మన్ రమేష్‌యాదవ్ రాజగొల్లకు బీసీ కుల సంఘాల నాయకులు సమస్యలను రాతపూర్వకంగా తెలియజేయాలని కోరారు. 6న ఉదయం 7 గంటలకు కడప పరిధిలోని బీసీ హాస్టళ్లను వారు తనిఖీ చేస్తారని, పది గంటలకు స్టేట్ గెస్ట్‌హౌస్‌లో బీసీ సంఘాలు, ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తారని, మధ్యాహ్నం 2.30 గంటలకు కలెక్టర్, అధికారులతో సమావేశమవుతారని తెలిపారు. సాయంత్రం 5 గంటలకు వైవీయూ రిజిస్ట్రార్, ఇతర జిల్లా అధికారులతో సమావేశమై రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు సమీక్షిస్తారని వివరించారు.

మధురై–ఓకా రైలు గడువు పొడిగింపు

కడప కోటిరెడ్డిసర్కిల్: ప్రయాణికుల రద్దీని పురస్కరించుకుని మధురై–ఓకా మధ్య నడుస్తున్న ప్రత్యేక రైలు గడువును డిసెంబరు 1వ తేదీ వరకు పొడిగించారని కడప రైల్వే కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ జనార్దన్ తెలిపారు. అక్టోబరు 6, 13, 20, 27, నవంబరు 3, 10, 17, 24, డిసెంబరు 1న మధురై ఓకా (09519) రైలు శుక్రవారం అర్ధరాత్రి 1.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజున మధ్యాహ్నం 1.55 గంటలకు కడపకు, ఆదివారం ఉదయం 10.20 గంటలకు ఓకా చేరుతుందన్నారు. ప్రయాణికుల రద్దీ బట్టి డిసెంబరు 1వ తేదీ వరకు ఈ రైలు నడపనున్నారన్నారు. ఈ రైలు అక్టోబరు 2, 9, 16, 23, 30, నవంబరు 6, 13, 20, 27 తేదీలలో తిరిగి ప్రయాణిస్తుందన్నారు. ఓకాలో (09250) ఈ రైలు సోమవారం రాత్రి 10 గంటలకు బయలుదేరి కడపకు మరుసటిరోజున ఉదయం 6.05 గంటలకు, మధురైకి గురువారం ఉదయం 11.45 గంటలకు చేరుతుందన్నారు.

13న పాండిచ్చేరి విహారయాత్రకు స్పెషల్ బస్సు



మదనపల్లె సిటీ: దసరా సెలవులను పురస్కరించుకుని ఈ నెల 13న పాండిచ్చేరికి విహారయాత్ర స్పెషల్ సర్వీసు నడపనున్నట్లు ఆర్టీసీ–2 డిపో మేనేజర్ ఆర్‌సీ నిరంజన్ తెలిపారు. 13న రాత్రి మదనపల్లెలో బయలుదేరి 14న పాండిచ్చేరికి చేరుకుంటుందన్నారు. అక్కడ రాక్‌బీచ్, వైట్‌సాండ్‌బీచ్, లైట్‌హౌస్, అరబిందో ఆశ్రమం, బాసిలిక చర్చి, షాపింగ్ చూసుకుని మరుసటి రోజు 15న ఉదయం పాండిచ్చేరి నుంచి మహాబలిపురం టెంపుల్, బీచ్ చూసుకుని మధ్యాహ్నం వండలూరు జూ పార్కు చూసుకుని సాయంత్రం కంచిలోని అమ్మవారి ఆలయం, షాపింగ్ తరువాత రాత్రి బయలుదేరి మదనపల్లెకు చేరుకుంటుందన్నారు. రాను,పోను చార్జి రూ.2000 చెల్లించాలన్నారు. అల్ట్రాడీలక్స్, 40 సీటింగ్, పుష్‌బ్యాక్ సీట్లు, టీవీ సౌకర్యం ఉందన్నారు. వివరాలకు 99592 25677, 91601 86645ను సంప్రదించాలన్నారు.

వర్షించిన ఆశలు

ఖరీఫ్ పంట కాలం ముగిసింది. గత ఏడాది కంటే తక్కువగా పంటలు సాగయ్యాయి. ఆరంభంలో వర్షాభావ పరిస్థితులు ఉన్నా.. అనంతరం భారీ వర్షాలు కురవడంతో రైతులు ఏటా మాదిరిగానే దుక్కులు చేసుకుని పంటలు సాగు చేశారు. వర్షాలు కురుస్తుండడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది కొంత మేర సాగు విస్తీర్ణం తగ్గింది.

- జిల్లా వ్యాప్తంగా 78.15 శాతం పంటల సాగు
- ఇటీవల వర్షాలకు 9305 హెక్టార్లలో పంటలు
- గత ఏడాది కంటే 1542 హెక్టార్లలో వరి అధికం
- 50 శాతానికి మించిన వరి, వేరుశనగ, సోయాబీన్ సాగు



ఇటీవల కురిసిన వర్షాలకు ఏపుగా పెరిగిన మిరపపంట

కడప అగ్రికల్చర్: ఖరీఫ్ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 77135 హెక్టార్లు కాగా, 85649 హెక్టార్లలో అధికంగా పంటలు సాగయ్యాయి. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ముగిసే సమయానికి 60279 హెక్టార్లలో పంటలు సాగై 78.15 శాతానికి మాత్రమే పరిమితమైంది. 21శాతం భూములు సాగుకు నోచుకోలేదు. ప్రధానంగా మొక్క జొన్న, మినుము, మిరప, కంది, ఆవుగడ్డి పంటలు మాత్రం వంద శాతం సాగైనట్లు వ్యవసాయశాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఇకపోతే ఆముదం, పత్తి పంటలు మాత్రం 75 శాతం మించగా, మినుము, రాగి, సోయాబీన్ పంటలు 50 శాతానికి మించి విత్తనం పడింది. ఖరీఫ్ సీజన్ ముగిసే సమయానికి జిల్లాలో 60279 హెక్టార్ల భూముల్లో పంటలు సాగయ్యాయి.

వారం రోజుల్లో పెరిగిన విస్తీర్ణం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు వర్షం దంచి కొట్టింది. దీంతో సీజన్ చివరిలోనూ 9305 హెక్టార్ల విస్తీర్ణంలో రైతులు విత్తనం వేసుకున్నారు. అంటే 12.7 శాతం. సెప్టెంబరు 23వ తేదీ నాటికి జిల్లాలో 50,974 హెక్టార్లలో పంటలు సాగు కాగా వర్షం కురిసిన అనంతరం ఈ నెలాఖరుకు 60279 హెక్టార్లకు సాగు పెరిగింది.

వంద శాతం సాగైన పంటలు...

జిల్లాలో కేవలం మొక్కజొన్న, మినుము, మిరప, కంది, ఆవుగడ్డి వందశాతం మించి సాగయ్యాయి. ఆముదం 98.27 శాతం సాగు కాగా పత్తి 77.93, సోయాబీన్ 64.13, పెసర 57.58, వరి 57.14, రాగి 50 శాతం మేర సాగయ్యాయి. మిగతా పంటలన్నీ 50శాతం లోపే సాగయ్యాయి.

అధికంగా వరి సాగు

ఈ ఏడాది ఖరీఫ్‌లో గతేడాది కంటే వరి పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. ఖరీఫ్‌లో వరి సాధారణ సాగు విస్తీర్ణం 33125 హెక్టార్లు కాగా గతేడాది 17437 హెక్టార్లలో సాగైంది. ఈ ఏడాది 1542 హెక్టార్లు అధికంగా 18979 హెక్టార్లలో వరి పంట వేశారు. దీంతోపాటు గతేడాది కేసీ కెనాల్‌కు నీరు వచ్చినా అంతంత మాత్రంగానే ఉంది. ఈ ఏడాది కేసీ కెనాల్‌కు నీరు రాకపోయినా వరి ధాన్యం ధర ఆశాజనకంగా ఉండడంతో సాగు విస్తీర్ణం పెరిగిందని పలువురు రైతులు తెలిపారు.



గతేడాదికి మంచి సాగైన వరిపంట

రాయితీపై విత్తనం



ఖరీఫ్‌లో సరైన వర్షాలు కురవక పంటల సాగు విస్తీర్ణం కొంత తగ్గింది. జిల్లాలో 60279 హెక్టార్లలో పలు పంటలు సాగయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కొంత సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రస్తుతం శనగ సాగు పెరిగే అవకాశం ఉంది. రైతులకు కావాల్సిన విత్తనాలు రాయితీపై అందిస్తున్నాం. పదును ఉంది కాబట్టి పంటలను సాగు చేసుకునే అవకాశం ఉంది.

- అయితా నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ అధికారి

పంట	సాధారణ విస్తీర్ణం	సాగైన విస్తీర్ణం	సాగు శాతం
మొక్కజొన్న	574	1071	186.52
ఆవుగడ్డి	25	47	189.52
మిరప	1295	2378	183.64
మినుము	1818	3232	177.83
కంది	3453	4195	121.49
ఆముదం	631	620	98.27
పత్తి	21567	16807	77.93
సోయాబీన్	863	553	64.13
వేరుశనగ	5740	3596	62.64
పెసలు	244	141	57.58
వరి	33215	18979	57.14
రాగి	05	03	50.00
సజ్జలు	1027	360	35.08
జొన్నలు	1332	414	31.05
కొర్ర	938	248	26.47
పసుపు	3045	691	22.69
నూగు	23	5	22.03
సన్ ఫ్లవర్	1170	254	21.71

వదలనంటోన్న వాన

కడప అగ్రికల్చర్: జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. అత్యధికంగా పెండ్లిమర్రిలో 26.2 మిల్లీ మీటర్లు, అత్యల్పంగా కమలాపురంలో 1.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. వేముల, వేంపల్లి, చక్రాయపేట మండలాలు, జమ్మలమడుగు డివిజన్‌లోని మైలవరం, పెద్దముడియంలో బద్వేల్ డివిజన్‌లో పోరుమామిళ్ల మినహా 29 మండలాల్లో వర్షం కురిసింది. వరిపంటతోపాటు ఆరుతడి పంటలకు వర్షపు జల్లులు మేలు చేస్తాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మండలం కురిసిన వర్షం(మి.మీ)

పెండ్లిమర్రి	: 26.2	కాశినాయన	: 11.2
కమలాపురం	: 25.4	పులివెందుల	: 9.8
చాపాడు	: 24.2	బిమఠం	: 9.8
ఖాజీపేట	: 21.4	సిద్దవటం	: 7.4
కడప	: 21.2	ముద్దనూరు	: 7.4
తొండూరు	: 20.4	రాజుపాలెం	: 6.4
కలసపాడు	: 20.4	సికెదిన్నె	: 5.4
యర్రగుంట్ల	: 19.8	లింగాల	: 3.8
చెన్నూరు	: 18.2	బద్వేల్	: 3.2
వల్లూరు	: 16.2	గోపవరం	: 2.8
వీఎన్‌పల్లె	: 16.0	బి.కొడూరు	: 2.4
మైదుకూరు	: 15.4	సింహాద్రిపురం	: 1.6
ఒంటిమిట్ట	: 13.2	అట్లూరు	: 1.4
దువ్వూరు	: 12.4	ప్రొద్దుటూరు	: 1.2
కొండాపురం	: 12.2	జమ్మలమడుగు	: 1.2

ఈ–శ్రమ్ పోర్టల్‌లో నమోదు



కడప కోటిరెడ్డిసర్కిల్: జిల్లాలో పని చేస్తున్న వలస కార్మికుల వివరాలు ఈ–శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా కార్మికశాఖ అధికారి బి.శ్రీకాంత్ నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రతి కార్మికుడి వివరాలను ఈశ్రమ్ పోర్టల్‌లో ఉంచుతామని తెలిపారు. అర్హత గల వలస కార్మికులుజిల్లా పౌరసరఫరాల అధికారి ద్వారా రేషన్‌కార్డు పొందవచ్చని తెలిపారు.

3 నుంచి అండర్–23 క్రికెట్ టోర్నమెంట్

కడప స్పోర్ట్స్: నగరంలో మరోసారి క్రికెట్ క్రీడాకారుల సందడి కనిపించనుంది. వైఎస్ రాజారెడ్డి–ఏసీఏ క్రికెట్ మైదానం, కేఎస్ఆర్ఎం, కేఓఆర్ఎం క్రీడా మైదానాలు వేదికగా ఈ నెల 3వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ఏసీఏ అండర్–23 అంతర్ జిల్లాల మల్టీడేస్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ వైఎస్సార్ డిస్ట్రిక్ట్ (సీఏవైడీ) కార్యదర్శి అవ్వారు రెడ్డిప్రసాద్ తెలిపారు.

తేదీలు	మ్యాచ్‌ల వివరాలు	మైదానం
3 నుంచి 5 వరకు	అనంతపురం X చిత్తూరు	వైఎస్ఆర్ఆర్
	కడప X నెల్లూరు	కేఎస్ఆర్ఎం/కేఓఆర్ఎం
7 నుంచి 9 వరకు	అనంతపురం X కడప	వైఎస్ఆర్ఆర్
	చిత్తూరు X కర్నూలు	కేఎస్ఆర్ఎం/కేఓఆర్ఎం
11 నుంచి 13వరకు	కడప X కర్నూలు	వైఎస్ఆర్ఆర్
	అనంతపురం X నెల్లూరు	కేఎస్ఆర్ఎం/కేఓఆర్ఎం
15 నుంచి 17 వరకు	చిత్తూరు X నెల్లూరు	వైఎస్ఆర్ఆర్
	అనంతపురం X కర్నూలు	కేఎస్ఆర్ఎం/కేఓఆర్ఎం
19 నుంచి 21 వరకు	కర్నూలు X నెల్లూరు	వైఎస్ఆర్ఆర్
	కడప X చిత్తూరు	కేఎస్ఆర్ఎం/కేఓఆర్ఎం



ముగిసిన ఈ క్రాప్ నమోదు

- 2,77,894.35 ఎకరాల్లో ఈ క్రాప్ నమోదు పూర్తి
- కడప, పోరుమామిళ్ల, మైదుకూరు, బద్వేల్ డివిజన్లలో వంద శాతం



ఈ క్రాప్ నమోదు చేస్తున్న సిబ్బంది

కడప అగ్రికల్చర్: జిల్లాలో ఈ క్రాప్ నమోదు కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ–కర్షక్ యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో పంటల లెక్క మరింత పక్కాగా తేలింది. సెప్టెంబరు 30వ తేదీ ఈ ప్రక్రియ ప్రారంభించి ఈ క్రాప్ నమోదు వేగంగా పూర్తి చేశారు. జిల్లా వ్యాప్తంగా 36 మండలాల పరిధిలో 2,78,527 ఎకరాల్లో ఏటా వ్యవసాయ, ఉద్యాన పంటలు సాగవుతాయని వ్యవసాయ అధికారుల అంచనా. శనివారం నాటికి 2,77,894.35 ఎకరాల్లో ఈ క్రాప్ నమోదు పూర్తి చేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి అయితా నాగేశ్వరరావు తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

అప్పుడు.. అలా

గతంలో రైతులు ఏయే సర్వే నెంబర్లలో పంటలు సాగు చేస్తున్నారో వ్యవసాయ విస్తరణాధికారి నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక ఇస్తారు. ఆ తర్వాత ఈ క్రాప్ బుకింగ్ విధానంలో యాప్‌లో సర్వే నెంబర్ నమోదు చేసి పొలం వద్ద రైతును నిలబెట్టి ఫొటో తీస్తారు. గ్రామంలో పెద్ద రైతుల నుంచి సమాచారం తీసుకోవడం చేశారు. అయితే ఏఏ పంటలు ఏ మేరకు సాగవుతున్నాయో పూర్తి స్థాయిలో స్పష్టత ఉండేది కాదు.

ఇప్పుడు.. ఇలా

ఇది గుర్తించిన ప్రభుత్వం ఈ ఏడాది నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. వ్యవసాయ సహాయకుల ట్యాబ్‌లో నూతన సాఫ్ట్‌వేర్ అప్‌లోడ్ చేయించి తద్వారా ఈ క్రాప్ నమోదు చేయించింది. గ్రామ వ్యవసాయ సహాయకులను ఈ కర్షక్ యాప్ జియో ఫెన్సింగ్‌తో అనుసంధానం చేశారు. దీంతో సర్వే నెంబర్‌లోని పొలం వద్దకు వెళ్లినప్పుడు మాత్రమే వివరాలు కనిపిస్తాయి. వ్యవసాయ అగ్రికల్చర్ అసిస్టెంట్లు తప్పనిసరిగా రైతు పొలం వద్దకే వెళ్లి నమోదు చేశారు.

ప్రజారోగ్యానికి రక్ష

- జిల్లా వ్యాప్తంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం
- తొలిదశలో 36 కేంద్రాల్లో వైద్య శిబిరాలు
- బాధితులకు 16 రకాల ఉచిత పరీక్షలు



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు



వైద్య శిబిరంలో సిబ్బందికి సూచనలు ఇస్తున్న కలెక్టర్ విజయరామరాజు

కడప రూరల్: ప్రతి ఇంటినీ జల్లెడపట్టి ప్రజలు.. వైద్యం కోసం ఇబ్బంది పడకుండా చూసేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం జగనన్న ఆరోగ్య సురక్ష. జిల్లాలో తొలి విడతగా 36 డాక్టర్ వైఎస్సార్ విలేజ్ క్లినిక్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో శనివారం ప్రారంభమైంది. ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా, మేయర్ సురేష్‌బాబు, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి కడప నాగరాజుపేటలో లాంఛనంగా కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్ పాల్గొన్నారు. ఇదిలా ఉంటే తాళ్లపల్లెలో ఆరోగ్యశ్రీ స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ కేవీఎస్ఎస్ అనిల్ కుమార్, ఎర్రగుంట్లలో కలెక్టర్ విజయరామరాజు, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలేసుధీర్‌రెడ్డి, అర్కటవేములలో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి, పులివీడులో ఎమ్మెల్సీ గోవింద్‌రెడ్డి, మైదుకూరులో ఎమ్మెల్యే రఘురామిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఈ వైద్య శిబిరాలు ప్రారంభించారు. జేసీ గణేష్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజుతోపాటు అధికారులు వైద్య శిబిరాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వ్యాధిగ్రస్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అధికారులు చర్యలు చేపట్టారు. 16 రకాల వైద్య పరీక్షలు నిర్వహించి బాధితులకు నివేదిక అందించేలా ఏర్పాట్లు చేశారు.

శిబిరాలను పరిశీలించిన కలెక్టర్

యర్రగుంట్ల: యర్రగుంట్ల, నిడుజివ్వి గ్రామాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని కలెక్టర్ విజయరామరాజు శనివారం పరిశీలించారు. నిడుజివ్వి గ్రామంలో వైద్య సిబ్బందికి సూచనలు అందించారు. ఇంటింటి సర్వే చేసి రోగులకు అందించిన టోకెన్ల ప్రకారం వైద్య సేవలందించారు. ఆర్డీఓ శ్రీనివాసులు,వైస్ చైర్మన్ చంద్రకళ, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పాల్గొన్నారు.

హ్యాట్సాఫ్ ఎమ్మెల్యే..

మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో యర్రగుంట్ల పట్టణంలో జరిగిన వైద్య శిబిరంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టరు మూలె సుధీర్‌రెడ్డి స్వయంగా స్టెతస్కోప్ పట్టుకుని రోగులను పరీక్షించారు. కలెక్టర్ విజయరామరాజు తనిఖీ చేసి రోగులకు ఎమ్మెల్యే సేవలందించడం చూసి కరచాలనం చేసి హ్యాట్సాఫ్ ఎమ్మెల్యే అంటూ అభినందించారు.

పకడ్బందీగా బాధితులకు పరీక్షలు

సిద్దవటం: పకడ్బందీగా బాధితులకు రక్తపోటు, షుగర్ ఇతర 16 రకాల పరీక్షలు నిర్వహించి, ల్యాబ్‌కు పంపాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. మండలంలోని ఉప్పరపల్లెలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలలో దృష్టి లోపం ఉన్నవారిని కడప రిమ్స్‌కు పంపాలన్నారు.

జగనన్న మేలు మరువలేం



నాకు షుగర్ ఉంది. ప్రభుత్వం వైద్య శిబిరాలు నిర్వహిస్తోందని వలంటీర్, నర్స్ వచ్చి చెప్పారు. ఇక్కడికి వచ్చి పరీక్ష చేయించుకున్నా. డాక్టర్ పరిశీలించారు. ఉచితంగా మందులు ఇచ్చారు. పెద్ద డాక్టర్లు, నర్సులు అందరూ ఇక్కడికే వచ్చి మాలాంటి వారి పరిస్థితిని చూడడం సంతోషంగా ఉంది. ముఖ్యమంత్రి జగనన్న మేలు మేము మరువలేం.


– ఫక్రుద్దీన్, నాగరాజు పేట, కడప

ప్రభుత్వం చాలా మంచి పనులు చేస్తోంది



నాకు ఒళ్లు బాగోలేదు. జ్వరం, ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. ఇక్కడికి వచ్చి చూపించుకున్నా. వైద్య పరీక్షల తరువాత డాక్టర్ వద్దకు వెళ్లాను. ఆయన నన్ను పరీక్షించారు. డాక్టర్ రాయించిన మందులు తీసుకున్నా. ఈ ప్రభుత్వం చాలా మంచి పనులు చేస్తోంది. జగనన్నకు రుణపడి ఉంటాం.

– చెన్నమ్మ, నాగరాజుపేట, కడప



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

YSR జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 86888 30051 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు.
అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

01-10-2023

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
కడప	రూ. 775/-	మైదుకూరు	రూ. 920/-
కమలాపురం	రూ. 615/-	పులివెందుల	రూ. 760/-
ప్రొద్దుటూరు	రూ. 690/-	జమ్మలమడుగు	రూ. 625/-
బద్వేల్	రూ.1,105/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

క్లుప్తంగా

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తి మృతి

కడప అర్బన్ : కడప నగరంలోని నకాష్‌కు చెందిన షేక్ గౌస్‌బాషా (35) అనే వ్యక్తి తన భార్య రహీజా పర్వీన్ సంసారానికి రాలేదనీ ఈనెల 28న పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సంఘటన జరిగిన వెంటనే రిమ్స్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఈ సంఘటనపై గౌస్‌బాషా బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నకాష్‌కు చెందిన షేక్ గౌస్‌బాషాకు అదే ప్రాంతానికి చెందిన రహీజాపర్వీన్‌తో వివాహమైంది. వీరికి ఇద్దరు సంతానం. కొంత కాలంగా వీరిద్దరి మధ్య మనస్పర్థలు ఉన్నాయి. గౌస్‌బాషా తరచూ మద్యం తాగి భార్యను వేధించేవాడు. దీంతో ఆమె, తన పిల్లలతో పాటు మూడు నెలల నుంచి వేరుగా వుంటోంది. దీంతో భార్యను బెదిరించేందుకు ఈనెల 28వ తేదీన రాత్రి సమయంలో పెట్రోల్‌ను బాటిల్‌లో పోసుకుని నిప్పంటించుకోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. రిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి క్రీడాకారుల ఎంపిక



రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఎంపిక కమిటీ సభ్యులు

చక్రాయపేట : జిల్లా స్కూల్‌గేమ్ ఫెడరేషన్ ఉమ్మడి కడప జిల్లా స్థాయి ఎంపిక కమిటీ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గండి గురుకుల పాఠశాలలో అండర్-19 బాల బాలికల రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శారద, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సెక్రటరీ విజయప్రసాదరెడ్డి, పీడీలు, పీఈటీలు సమక్షంలో క్రీడాకారుల ఎంపిక చేశారు. ఉమ్మడి కడప జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన కళాశాలలు,రెసిడెన్షియల్ పాఠశాలలు,ట్రిపుల్ ఐటీ విద్యార్థులకు ఖోఖో,కబడ్డీ, బాస్కెట్‌బాల్,రగ్బీ, నెట్‌బాల్,హ్యాండ్ బాల్ పోటీలు నిర్వహించి ప్రతిభగల వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో గండి గురుకుల ప్రిన్సిపాల్ హరినాథ రెడ్డి,పీటీ ఎల్లారెడ్డి అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

మనసుంటే మలిదశా యవ్వనమే

నిన్న బాల్యం.. నేడు యవ్వనం.. రేపు వృద్ధాప్యం.. ప్రతి మనిషి ఈ మూడు దశలు దాటాల్సిందే. అందుకే నేటి పిల్లలు వృద్ధాప్యంలో ఉన్నవారికి తోడుగా ఉండడమే కాదు.. ఆత్మీయంగా చేరదీయాల్సిన అవసరం ఉంది.వృద్ధాప్యం వచ్చిందని ఆందోళన చెందాల్సిన అవసరం లేదంటూ కొందరు ధైర్యంగా ముందడుగు వేస్తున్నారు. అంతేనా మనసుండాలేగానీ మలిదశ కూడా యవ్వనంగా మారిపోతుంది.. ముసలితనం పారిపోతుందని నిరూపిస్తున్నారు. నేడు అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

నేడు అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం



సమస్యలపై కలెక్టర్ గిరీషాకు వినతిపత్రం అందజేస్తున్న సీనియర్ సిటిజెన్స్ అసోసియేషియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునిగోపాలకృష్ణ

మదనపల్లె సిటీ : వృద్ధాప్యం శాపం కావొద్దు. ఆరోగ్యపరమైన అవరోధాలకులోనవ్వొద్దు. నిత్య నూతనంగా, ఉత్సాహంగా జీవనం కొనసాగాలి. పరిస్థితులకు అనుగుణంగా జీవనశైలి తీర్చిదిద్దుకోవాలి. పిల్లలు వయసు పైబడిన తల్లి దండ్రుల పట్ల ఆత్మీయంగా మెలగాలి. ఆసరాగా నిలవాలి. వెన్నుదన్నుగా మారాలి. భారంగా భావించి వారిని వృద్ధాశ్రమాల వైపు కాకుండా ఇంట్లోనే గుండెల్లో పెట్టి చూసుకోవాలి. వారికి మలిదశ మహానందంగా సాగేలా తోడ్పాటునందించాలి.

'చేరదీయండి...చెంతకు వెళ్లండి..

ఉద్యోగ,ఉపాధి రీత్యా వివిధ ప్రాంతాల్లో ఉన్నా సొంతూరిలో తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయొద్దు. సెలవులొచ్చినపుడు వీలు దొరికినప్పుడల్లా ఊళ్లో ఉన్న అమ్మా,నాన్నల దగ్గరికి వెళ్లాలి. ఏళ్ల తరబడి పెద్దవారికి కనిపించకుంటే చెప్పుకోలేని బాధ వారిని గుండె కోతకు గురి చేస్తుంది. ఒంటరిగా ఉన్నామన్న భావన రాకుండా ఆ పండుటాకుల పట్ల ప్రేమతో మెలగాలి. మనవలు, మనవరాళ్లు వారి చెంతకొస్తే ఎంతో సంతోషపడతారు. చిన్నపిల్లలను పెద్ద మనుషుల దగ్గరకు తీసుకెళ్తే వారి జీవితానుభవసారం రంగరించి మంచి, చెడు,తప్పొప్పులు నేర్పుతారు. సమాజం పట్ల బాధ్యతగా మెలిగే పౌరులుగా ఎదుగుతారు.

ఆ అనుభూతీ మధురమే

మనిషి జీవిత చక్రంలో బాల్యం,యవ్వనం లాగే వృద్ధాప్యమూ ఒక దశ. ఆ అనుభవాలను నెమరేసుకుంటూ ఈ దశలో సంతోషించాల్సిందే. వయోభారం కేవలం శరీరానికే తప్ప, మనసుకు కాదని భావిస్తే యువతరానికి దీటుగా నిలవొచ్చు.

ఈ పెద్దలు జ్ఞాన పెన్నిధులు

నిన్న విరిసిన పువ్వు నేటికి వాడిపోతుంది. దాని పరిమళమూ విరిగిపోతుంది. అది ప్రకృతి సహజం. కానీ ప్రకృతిని ధిక్కరించి ధీరులెందరో మన చుట్టూ ఉన్నారు. వారి ప్రతిభ కాలతీతంగా గుబాళిస్తుంది. వృద్ధాప్యంవారి ముందు చిన్నబోతుంది. వారిలో కొందరు సీనియర్ సిటిజెన్స్ గురించి..



మదనపల్లె పట్టణం ఎగువకువంకకు చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు మునిగోపాలకృష్ణ సీనియర్ సీటిజన్స్ అసోసియేషన్‌లో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, మదనపల్లె యూనిట్ అధ్యక్షునిగా పని చేస్తున్నారు. వయోవృద్ధుల కోసం అనేక సేవలు అందిస్తున్నారు ప్రతి నెల సమావేశాలు, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ, సమస్యలు వుంటే వాటిని పరిష్కరిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ ఏడాది జిల్లా స్థాయిలో ఉత్తమ సీనియర్ సిటిజెన్స్ అవార్డుకు ఎంపిక చేశారు.



విశ్రాంత ఉపాధ్యాయురాలు శకుంతలమ్మ జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థకు కార్యదర్శిగా పని చేస్తున్నారు. ఏడు పదులు వయస్సు దాటినా సామాజిక సేవలు చేస్తున్నారు. పాఠశాలల్లో స్కౌట్స్ యూనిట్లు ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ ఏడాది సీనియర్ సిటిజెన్స్ అసోయేషన్ తరపున పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుల ప్రతిమలు పంపిణీ, ప్లాస్టిక్ నిషేధం కోసం గుడ్డ బ్యాగులు పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఈమె సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ ఏడాది జిల్లా స్థాయిలో ఉత్తమ సీనియర్ సిటిజెన్స్ అవార్డుకు ఎంపిక చేశారు.



మదనపల్లె పట్టణానికి చెందిన కె.ధనలక్ష్మి న్యాయశాఖలో ఏటగా పని చేసి ఉద్యోగ విరమణ చేశారు. సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ప్రధానంగా వృద్ధుల సమస్యల పరిష్కరించడానికి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. వృద్ధాశ్రమాలకు సందర్శించి వారికి మనోధైర్యం కల్పిస్తున్నారు. ఆశ్రమాలకు తనవంతు సహాయ,సహకారాలు అందిస్తున్నారు. ఈమె సేవలను గుర్తించి ప్రభుత్వం ఈ ఏడాది జిల్లా స్థాయిలో ఉత్తమ సీనియర్ సిటిజెన్స్ అవార్డుకు ఎంపిక చేశారు.

మహిళపై అసభ్యకర కామెంట్లు.. వ్యక్తి అరెస్ట్

కడప అర్బన్ : ఫేస్‌బుక్‌లో ఓ మహిళ పోస్ట్‌పైన అసభ్యకరమైన కామెంట్లు చేసిన వ్యక్తిని కడప చిన్నచౌక్ పోలీసులు అరెస్ట్ చేశారు. అన్నమయ్య జిల్లా మొలకలచెరువు మండలం, మద్దినాయనిపల్లె, నాయనివారి పల్లి గ్రామానికి చెందిన తోట రవిచంద్ర ఈ కేసులో నిందితుడిగా పోలీసులు గుర్తించారు. ఈ ఏడాది జూన్ 24న కడపకు చెందిన ఓ మహిళ తన ఫేస్‌బుక్ అకౌంట్‌లో ఒక పోస్ట్ చేసింది. దీనిపై కొందరు అసభ్యకరమైన కామెంట్లు పెట్టారు. ఆయా వ్యక్తులపై కేసు నమోదు చేశారు. అప్పటి నుంచి నిందితులు పరారీలో ఉన్నారు. డీఎస్పీ ఎం.డి షరీఫ్ పర్యవేక్షణలో చిన్నచౌక్ సీఐ పి. నరసింహారెడ్డి, ఎస్ఐ పి. రవికుమార్, సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో శనివారం నిందితులలో ఒకరైన తోట రవిచంద్ర అలియాస్ రవినాయుడు (29)ని చిన్నచౌక్ పోలీసులు అరెస్ట్ చేశారు.

వంకలో పడి వ్యక్తి మృతి

దువ్వూరు : మండలంలోని భీమునిపాడు వద్ద ఓ వ్యక్తి బహిర్భూమికి వెళ్లి కాలు జారి వంకలో పడి మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. చాపాడు మండలం వి.రాజుపాళెం గ్రామానికి చెందిన పెండ్లికట్ల ఏసురత్నం (28) ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గుడి పాడు నుంచి ప్రొద్దుటూరుకు వెళుతుండగా మార్గ మధ్యంలో భీమునిపాడు గ్రామంలో బహిర్భూమికి వెళ్లి కాలు జారీ వంకలో పడిపోయాడు. గ్రామస్తుల సమాచారంతో పోలీసులు, మైదుకూరు అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలంలో గాలించి మృతదేహాన్ని బయటికి తీశారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ప్రొద్దుటూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మూర్తి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ఇద్దరికి గాయాలు



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిన్న సుబ్బన్న

ప్రొద్దుటూరు క్రైం : మండల పరిధిలోని బొజ్జవారిపల్లె క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో నక్కా చిన్న సుబ్బన్న (55) మృతి చెందగా ఆయన ఇద్దరు కుమారులు గాయపడ్డారు. రూరల్ పోలీసులు తెలిపిన మేరకు.. ఖాజీపేట మండలం, నాగసానిపల్లె గ్రామానికి చెందిన చిన్న సుబ్బన్నకు ఇటీవల పక్షవాతం సోకింది. దీంతో ఆయన కుమారులు పెద్ద వెంకటసుబ్బయ్య, చిన్న వెంకటసుబ్బయ్య నివారం బైక్‌లో కూర్చో పెట్టుకొని ప్రొద్దుటూరులోని ప్రైవేట్ ఆస్పత్రికి వచ్చారు. ఆస్పత్రిలో చూపించిన తర్వాత వారు బైక్‌లో స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో బొజ్జవారిపల్లె సమీపంలోని పెట్రోల్ బంకు వద్దకు వెళ్లగానే చిన్న సుబ్బన్నకు మూత్రం వస్తోందని చెప్పడంతో కుమారుడు బైక్‌ను రోడ్డు పక్కకు ఆపాడు. అదే సమయంలో వెనుక వైపు నుంచి వస్తున్న లారీ వారిని ఢీ కొంది. ఈ సంఘటనలో తండ్రితో పాటు కుమారులు చిన్న వెంకటసుబ్బయ్య, పెద్దవెంకటసుబ్బయ్య తీవ్రంగా గాయపడగా వారిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యుడు చిన్న సుబ్బన్న అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. రూరల్ ఎస్ఐ చిరంజీవి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పారదర్శకంగా బదిలీల ప్రక్రియ

డ్వామా పీడీ యదుభూషణ్ రెడ్డి



బదిలీల కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డ్వామా పీడీ యదుభూషణరెడ్డి

కడప సిటీ : జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా)లో పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టినట్లు పీడీ యదుభూషణరెడ్డి తెలిపారు. శనివారం జిల్లాలోని 35 మండలాలకు సంబంధించి బదిలీల ప్రక్రియ నేపథ్యంలో డ్వామా కార్యాలయంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. డీఆర్‌డీఏ పీడీ ఆనంద్ నాయక్, సిబ్బందితో కలిసి కౌన్సెలింగ్ చేపట్టారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న అదనపు కార్యక్రమ అధికారులు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు, జూనియర్ ఇంజనీర్లు, సాంకేతిక సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, డీఎఫ్ఏలకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించి సాధారణ బదిలీలు జరిపారు. ఒకే ప్రాంతంలో ఎక్కువకాలం పనిచేసిన ఉపాధి సిబ్బందిపై ఆరోపణలు వచ్చే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఎక్కడా కూడా ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో కౌన్సెలింగ్ నిర్వహించినట్లు ఆయన వివరించారు. ఉపాధి హామీ పథకంలో జిల్లాలో 2024-25 సంవత్సరానికి అవసరమయ్యే పనులను, వాటికి సంబంధించిన పనిదినాలను అంచనా వేసేందుకు ప్లానింగ్ ప్రాసెసింగ్ చేపట్టామన్నారు. జిల్లాలో సిబ్బందిపై ఎటువంటి ఫిర్యాదులు, ఆరోపణలు రాకుండా ఈ కౌన్సెలింగ్ దోహదపడుతుందన్నారు. సంక్రాంతి పండుగ నుంచి మొదలయ్యే పీక్ సీజన్‌లో ఉపాధి హామీ వేతన దారులకు పనులు విరివిగా కల్పించి నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించేందుకు ఈ బదిలీల ప్రక్రియవల్ల వేగవంతం అయ్యే పరిస్థితి ఉందన్నారు.

ఎంతమంది అంటే?

అడిషనల్ ప్రోగామ్ ఆఫీసర్లు 35, ఇంజనీరింగ్ కన్సెల్టెంట్స్ అండ్ జూనియర్ ఇంజనీర్స్ (సివిల్) 32, కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంట్ అసిస్టెంట్లు 82, టెక్నికల్ అసిస్టెంట్లు 118, బేర్‌ఫుట్ టెక్నిషియన్స్ (బీఎఫ్‌టీ) 33 మంది కలిపి మొత్తం 300 మంది ఉద్యోగులకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించి ఆయా స్థానాలకు బదిలీ చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

AUTO MOBILE

■ మంచి రన్నింగ్ కండిషన్‌లో 2012 మోడల్ 27 సీట్స్ టాటా మార్కోపోల్ స్కూల్ బస్ అమ్మకమునకు కలదు. 32-40 సీట్స్ మినీ బస్‌లు కావలెను. ✆ 93905 44926 [B-1961]

REAL ESTATE

PLOT FOR SALE

■ 22 సెంట్లు 5.50 లక్షలకే 4 సం॥గల ఎర్రచందనం మొక్కలతో ప్రకాశంజిల్లా, ముండ్లమూరు దగ్గరలో పూర్తి డెవలప్‌మెంట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. కేశవరెడ్డి ✆ 92465 79899 [B-1206658]

TO-LET

■ డబల్ బెడ్ రూమ్ ఇల్లు, కడప భాగ్యనగర్ కాలనీలో - విద్యా మందిర్, సాయికృష్ణ స్కూల్స్‌కు దగ్గరలో కలదు. Ph: 9701638262 [HA-5753]

TO-LET

■ Office space available in ground floor (fully furnished) for letout at NGO Colony, Kadapa - suitable for back office, finance cos., medical distributors, others' - plz contact 98482 02660 [C-1923]

FLAT FOR SALE

■ "0" Kms from SEZ Financial Dist, Gachibowli, Hyd. Luxury Gated Apartments, 2 / 3 / 4 BHK Flats for Sale. Near Google, Amazon etc., Ph : 9849025003. [HA-11785]

SERVICE

CHANGE OF NAME

■ I, SHAIK SULTHANA W/o SHAIK JAFFAR VALLI R/oF. D.No.22/348-1C, Moulana Azad Street, Proddatur (To&Ma), YSR Di, A.P. Previously My Son name As SHAIK MUHAMMAD SARDAR (Old Name) Now Changed My Son Name as SHAIK MUHAMMAD OWAIS (NEW NAME). [C-777066]

■ I, BURUSU NAGARJUNA (OLD NAME), R/O. D NO. 6/21, K.BOYANAPALLI (V), RAJAMPET (M), ANNAMAYYA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS BURSU NAGARJUNA (NEW NAME) AND CHANGED MY FATHER NAME AS FROM BURUSU SUBBAIAH (OLD NAME) TO BURSU VENKATA SUBBAIAH (NEW NAME) AND CHANGED MY WIFE NAME AS FROM BURUSU RAJI (OLD NAME)TO BURSU RAJAMMA (NEW NAME).. [C- 1884]

BUSINESS OFFER

■ హైదరాబాద్ లో కొత్తగా ప్రారంభించిన కంపెనీ కొరకు ఫ్రాంచైజీ మరియు ఇన్‌వెస్టర్స్ (పెట్టుబడిదారులు) కావలెను. రమ్య ఫోన్ : 8143614379 [HA-788379]

HEALTH CARE

NEURO

■ డా॥M.సుధాకర్‌రావు M.D(Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి,0877-2250600,9949916060. [T-1944]

WANTED

■ కడపలోమహిళ డాక్టర్స్/ MBBS చదివే వారికి/ ఉద్యోగులు కొరకు కడప నడిబొడ్డున భద్రత గల వసతి ఏసీ వసతి, Wifi,TV, Hot water, భోజనం. సంప్ర:9966889952. [C-776981]

■ Wanted Gent(unmarried) Warden and Lower Section Lady Teacher to work in Our school T.K.R School, Jammalamadugu. Con:9603737014. [C-777065]

■ Wanted Marketing Executives For Our UPVC windows & Doors Manufactories Company situated at Kadapa. Q:Inter/Degree. Con:9346322415, 9866129682. [C-776985]

■ GKS Plywood షోరూం నందు పని చేయుటకు వర్కర్స్ కావలెను. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: ప్రొద్దుటూరు, సెల్: 9989434587. [C-777064]

■ ప్రముఖ బ్యాటరీ లూమినాస్ డిస్ట్రిబ్యూటర్ నందు పని చేయుటకు ASM అకౌంటెంట్ (లేడీస్) కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 9985988063, 7981121926. [C-776983]

■ సెక్యూరిటీగార్డ్స్ జీ:10,000 కడపలో, ఆఫీస్ బాయ్, ప్యాకింగ్ హెల్పర్ మదనపల్లిలో,ASO, SO రూం, భోజనం ఫ్రీ, జీ: 14,000 కోడూరులో PF & ESI కలదు. 9989139239, 8904040900. [T-1200060]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 18K. Ph: 9848571888/ 9160900024 [HA-657]

■ కష్టబెస్ట్‌కాదు. VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి M/F ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP&డాక్టర్స్ కావలెను.జీ:12,000/- - 35,000/- ఫ్రీ రూమ్ + భోజనం. HYD. Ph: 7995984445. [HA-668]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221755]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర. 9573633520, 9059633520. [M-1221732]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో లేడి వార్డెన్స్, లేడీవంట మనుషులు, ఆయాలు, భార్యాభర్తలు, గార్డెన్ పని & ఆవులు చూసుకొనుటకు వాచ్‌మెన్ కావలెను. ఫోన్:9515647797, 9391036931 [HA-11779]

■ Corporate Bank లల్లో పనిచేయుటకు సీనియర్ ఆఫీసర్, Asst. Branch Managers, Clerk's Cashier's కావలెను. Any Degree, Age: 25 Yrs Below జీ: 20000+ ✆ 8886688579 [T-4620]

■ రామకృష్ణ ఓల్డేజ్ హోమ్ (AP No.1) విజయవాడ. ఇండ్లలో ముసలివారికి సేవ చేయుటకు M/F కావలెను. భోజనం+వసతి కలదు. జీ: 15-16 వేలు ✆ 960 320 3355, 8247 500 792 [B-1206735]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-788378]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడ మైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ కొరకు సంప్రదించండి
9705907418
9705944423
9010223797
9010072409

చంద్రబాబు అరెస్ట్ కక్ష సాధింపు కాదు

- స్కిల్ స్కాంలో 13చోట్ల ఆయన సంతకాలు ఉన్నాయి
- బాబు అరెస్ట్‌పై అసెంబ్లీలో చర్చిద్దామంటే టీడీపీ పారిపోయింది
- స్కాంలో ఎవరి పాత్ర ఉన్నా ఉపేక్షించేది లేదు
- ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : ప్రతిపక్షనేత నారా చంద్రబాబు నాయుడి అరెస్ట్ కక్షసాధింపు ఎంత మాత్రం కాదని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా అన్నారు. శనివారం పాత మున్సిపల్ కార్యాలయం పక్కనున్న తన క్యాంపు కార్యాలయంలో మేయర్ సురేష్ బాబుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. చట్టాలపై గౌరవం లేనివారే కక్షసాధిస్తున్నారని అర్థం, పర్థం లేకుండా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. జీఎస్టీ అధికారుల వల్లే ఈ స్కాం బయటకు వచ్చిందన్నారు. స్కిల్ స్కాంలో చంద్రబాబు 13 చోట్ల సంతకాలు పెట్టారని, ఆ వివరాలన్నీ సీబీడీ సేకరించిందన్నారు. రూ.3500కోట్లతో చంద్రబాబు ప్రభుత్వం సీమెన్స్ కంపెనీతో ఒప్పందం చేసుకుందని, అందులో 10 శాతం మొత్తం రూ.371కోట్లను ప్రభుత్వ వాటాగా విడుదల చేశారని, అది విదేశాలకు వెళ్లి డొల్ల కంపెనీల ద్వారా చుట్టూ తిరిగి చంద్రబాబు ఖాతాలకు చేరిందన్నారు. సీమెన్స్ కంపెనీ ఏపీ ప్రభుత్వంలో తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని తేల్చి చెప్పిందన్నారు. అన్ని ఆధారాలతో బాబును సీఐడీ అరెస్ట్ చేసిందని, న్యాయస్థానం ఆయన్ను రిమాండ్‌కు పంపిందన్నారు. అవినీతి పరుడు, అనేక కేసుల్లో దోషి అయిన చంద్రబాబును జైల్లో కాకుండా ఎక్కడ పెట్టాలని ప్రశ్నించారు. బాబు అరెస్ట్‌పై అసెంబ్లీలో చర్చిద్దామని రమ్మంటే టీడీపీ పారిపోయిందని, ఆ పార్టీ ఎమ్మెల్యేలు రౌడీ మూకల కంటే దారుణంగా విజిల్స్ వేసి, అసభ్య సైగలతో సభ గౌరవాన్ని మంటగలిపారని ధ్వజమెత్తారు. టీడీపీ నాయకులకు దమ్ముంటే బాబు ఏ తప్పు చేయలేదని న్యాయస్థానంలో నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, స్కిల్ స్కాంలో భాగస్వాములైన 10 మందిని ఇప్పటికే అరెస్ట్ చేశారని, ఇంకా ఎంతమంది ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు.

అండర్-23 వన్డే టోర్నీలో అగ్రస్థానంలో నెల్లూరు



5 వికెట్లు తీసిన కృష్ణా బౌలర్ సుశాంత్ నాయుడు

కడప స్పోర్ట్స్ : కడప నగరంలో నిర్వహించిన ఏసీఏ అండర్-23 అంతర్ జోనల్ వన్డే క్రికెట్ టోర్నమెంట్‌లో 20 పాయింట్లతో నెల్లూరు జట్టు అగ్రస్థానంలో నిలిచింది. 14 పాయింట్లతో నార్త్‌జోన్ జట్టు, 12 పాయింట్లతో సౌత్‌జోన్ జట్టు తర్వాత స్థానాల్లో నిలిచాయి. కాగా ఇటీవల వర్షం కారణంగా రద్దయిన సెంట్రల్‌జోన్, కృష్ణా జట్ల మధ్య మ్యాచ్ శనివారం నిర్వహించారు. టాస్ గెలిచిన సెంట్రల్‌జోన్ జట్టు 38.4 ఓవర్లలో 168 పరుగుల వద్ద ఆలౌట్ అయింది. జట్టులోని రోహిత్ 53 పరుగులు చేశాడు. కృష్ణా బౌలర్ సుశాంత్‌నాయుడు 5 వికెట్లు తీశాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కృష్ణా జట్టు 38.4 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసి విజయం సాధించింది. జట్టులోని బ్రహ్మతేజ 76, దుర్గారావు 45 పరుగులు చేశారు.

'బండారు'ను ఉరి తీసినా తప్పు లేదు

రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గజ్జెల లక్ష్మి మండిపాటు



కడప కోటిరెడ్డిసర్కిల్ : రాష్ట్ర మంత్రి శ్రీమతి ఆర్కే రోజాపై అనుచితంగా, అత్యంత జుగుప్సాకరంగా మాట్లాడిన టీడీపీ నేత బండారు సత్యన్నారాయణను నడిరోడ్డుపై ఉరి తీసినా తప్పులేదని రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు గజ్జల లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆమె కడపలో మీడియాతో మాట్లాడారు. మంత్రి రోజాపై సోషల్‌మీడియాలో వస్తున్న ప్రచారాన్ని ఆమె ఖండించారు. మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని పోరాడుతున్న తరుణంలో టీడీపీ నేతల తీరు సభ్యసమాజం తలదించుకునేలా ఉందని గుర్తుచేశారు. టీడీపీ మహిళా విభాగం నుంచి అనేకమంది సొంతపార్టీ నేతల వేధింపులు తట్టుకోలేక ఇప్పటికే అక్కడ్నుంచి బయటకు వచ్చారని, పార్టీ పెద్దల నుంచే లైంగిక వేధింపులు ఎదుర్కొన్నట్లు మహిళా కమిషన్ దృష్టికి ఫిర్యాదులొచ్చాయన్నారు. మహిళలను గౌరవించలేని రాజకీయ పార్టీల నేతలను బ్లాక్‌లిస్టులో పెట్టి ఎన్నికల్లో పోటీచేసే అర్హత నుంచి తప్పించాలని గజ్జల లక్ష్మి డిమాండ్ చేశారు.

గంజాయి అక్రమ రవాణాపై దాడులు

నెల్లూరు(క్రైమ్) : గంజాయి అక్రమ రవాణాపై నవాబుపేట పోలీసులు దాడి చేశారు. ముగ్గురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 9 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. శనివారం రాత్రి నవాబుపేట పోలీసుస్టేషన్‌లో నగర డీఎస్పీ డీ శ్రీనివాసరెడ్డి నిందితుల వివరాలను వెల్లడించారు. అనంతపురం జిల్లా ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లికి చెందిన షావలి డ్రైవర్. విధి నిర్వహణలో భాగంగా తరచూ ఒడిశాకు వెళ్లేవాడు. ఈ క్రమంలో గంజాయికి బానిసయ్యాడు. సులభంగా నగదు సంపాదించేందుకు గంజాయి విక్రయాలను ప్రారంభించాడు. ఒడిశా నుంచి గంజాయిని తీసుకొచ్చి నెల్లూరు నగరం, అనంతపురం, వైఎస్సార్ జిల్లాల్లో అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకోసాగాడు. వైఎస్సార్ జిల్లా తేరేనామ్‌పల్లిలో నివాసం ఉంటున్న తన అక్క సబీరా, నెల్లూరులోని మూలాపేటలో ఓ ప్రైవేట్ పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న షేక్ ఫైరజ్, మరో వ్యక్తిని వ్యాపారంలో భాగస్వామ్యం చేసుకుని గుట్టుచప్పుడు కాకుండా విక్రయాలు సాగిస్తున్నారు. శనివారం షావలి, సబీరా, ఫైరజ్ గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారం నవాబుపేట ఇన్‌స్పెక్టర్ ఎం బాబికి అందింది. దీంతో ఆయన తన సిబ్బందితో కలిసి ప్రశాంతినగర్ జంక్షన్(జాతీయ రహదారి)వద్ద మాటు వేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.2 లక్షల విలువచేసే 9 కేజీల 100 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను పోలీసుస్టేషన్‌కు తరలించి తమదైన శైలిలో విచారించారు. ఒడిశాలో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి నెల్లూరు, అనంతపురం, కడప జిల్లాల్లో అధిక ధరలకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నట్లు వెల్లడించడంతో అరెస్ట్ చేశారు. నెల్లూరులోని కొందరు గంజాయి విక్రేతల పేర్లు వెల్లడించడంతో వారి కోసం గాలిస్తున్నట్లు డీఎస్పీ వెల్లడించారు. నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రతిభ కనబరిచిన ఇన్‌స్పెక్టర్ ఎం బాబి, ఎస్సైలు బీ శివప్రకాష్, ఎస్ఏ రెహమాన్, సిబ్బంది జీ వెంకటేశ్వర్లు, ఆర్వీ రత్నం, ఎస్ సురేంద్రబాబు, బీ మోహన్‌బాబు, ఎం వేణు, జీ మస్తానయ్య, డీ శ్రీనిజను డీఎస్పీ అభినందించారు.

నూతన నియామకం



జీవీ రాఘవరెడ్డి వైఎస్సార్‌సీపీ న్యాయ విభాగ జోనల్ ఇన్‌చార్జి

కడప కార్పొరేషన్ : వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ఆ పార్టీ న్యాయ విభాగం జోనల్ ఇన్‌చార్జిగా జీవీ రాఘవరెడ్డిని నియమించినట్లు కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జీవీ రాఘవరెడ్డి ఇదివరకు కడప బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా పనిచేశారు.

డాక్టర్ల విభాగం జిల్లా నూతన కమిటీ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా డాక్టర్ల విభాగం, కడప నగర కమిటీలను నియమించినట్లు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జిల్లా అధ్యక్షుడిగా ఐ.శివానాయక్, ఉపాధ్యక్షులుగా ప్రదీప్‌రెడ్డి, కల్యాణ్, ప్రధాన కార్యదర్శులుగా నిరంజన్‌రెడ్డి, సుదర్శన్, మహబూబ్‌పీర్, అన్వర్‌బాష, గోపీనాథ్, ఎస్.నాగరాజు, రాజ్‌కుమార్, సావిత్రి, బ్రాహ్మణి, కరుణాకర్, అంజనలతో పాటు సెక్రటరీలుగా సింధు, వంశీరెడ్డి, బాలకృష్ణ, మస్తాన్, నూర్‌బాష, గోవర్ధన్, గణేష్, రమేష్‌నాయక్‌లను నియమించారు.

స్టేట్ డాక్టర్స్ సెల్‌లో పలువురికి చోటు.. వైఎస్సార్‌సీపీ డాక్టర్ల విభాగంలో వైఎస్సార్ జిల్లాకు చెందిన డాక్టర్ వారణాసి ప్రతాప్‌రెడ్డిని జోనల్ ఇన్‌ఛార్జ్(జోన్-6)గా, కార్యదర్శులుగా ఎస్ఎఫ్ బాషా, డాక్టర్ వైఎస్ అభిషేక్‌రెడ్డిలతో పాటు అన్నమయ్య జిల్లాకు చెందిన డాక్టర్ వి.రామ్మోహన్‌రెడ్డిలను నియమించారు. అలాగే సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ కె.వెంకట్రామయ్యకు చోటుదక్కింది.

తల్లీ,కుమార్తె కిడ్నాప్.. గంటల్లోనే సురక్షితం!

- ఆర్థిక లావాదేవీలే కారణమా!
- నిందితుల కోసం కడప రిమ్స్ పీఎస్ పోలీసుల దర్యాప్తు వేగవంతం

కడప అర్బన్ : కడప నగర శివార్లలోని రిమ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం పాఠశాల నుంచి తన కుమార్తెను తీసుకు వస్తున్న తల్లితో పాటు కూతుర్ని గుర్తు తెలియని వ్యక్తులు జీపులో వెంబడించి కిడ్నాప్ చేశారు. పాఠశాలకు వెళ్లిన ఆమె కుమార్తెను ఇంకా తీసుకురాని విషయాన్ని గుర్తించిన ఆమె బంధువులు, స్థానికులు పోలీసులకు డయల్ 100 ద్వారా సమాచారం అందించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, స్థానిక డీఎస్పీ ఎం.డి షరీఫ్, సీఐ రామచంద్ర, సిబ్బందిని వెంటనే తల్లి కుమార్తెను సంరక్షించాలనీ ఆదేశించారు. అప్పటికే కర్నూలులో తల్లిబిడ్డను కిడ్నాపర్‌లు వదిలేసి వెళ్లారు. పోలీసుల ప్రత్యేకబృందం వెళ్లి తల్లీ బిడ్డను సురక్షితంగా తీసుకుని వచ్చారు. ఆర్థిక లావాదేవీలే ఈ కిడ్నాప్‌కు కారణమని భావిస్తున్నారు. నిందితుల కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపుచర్యలు చేపట్టారు. మరోవైపు ఈ సంఘటన గురించి పోలీసు అధికారులు సిబ్బంది గోప్యంగా వుంచారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.